Regd No. M. 3289 — విడిపత్రిక అణా — Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — మే ౨౪ వ తేది ౧౯౩౭ సోమవారము — అ॥ సం॥ చందా ౩

సంపుటము ౧౧ — త్రూపుబజారు హైదరాబాదు - దక్కన్. — సంచిక ౪

[illegible]

నవాబు బహద్దరుయార్జంగు బహద్దరు

గారి

మతావేశ విజృంభణము

[illegible]



[illegible]

చందాదారులకు

ఈ క్రింది నెంబరుగల చందాదారు లింకను అయ్యవారు సెలవిచ్చినారు. కావున [illegible] ... [illegible] ... తేదీని [illegible] ... నెంబర్లు [illegible] యుండును.

3౧, 33, ౪౭, ౪౯, ౬౪, ౬౭, ౭౦, ౭౪, ౭౭, ౮౩, ౮౯, ౯౧, ౯౭, ౯౪, ౧౦౯, ౧౧౩, ౧౨౧, ౧౨౭, ౧౩౦, ౧౩౨, ౧౩౩, ౧౩౪, ౧౪౭, ౧౭౫, ౧౮౬, ౧౯౪, ౧౯౯, ౨౨౫, ౨౪, ౨౮౦, ౨౮౫, ౪౧౩, ౪౨౭, ౪౮౬, ౪౯౯, ౫౫౩, ౫౭౭, ౫౮౮, ౬౦౦, ౬౨౨, ౬౨౫, ౬౧౫, ౬౧౯.

మేనేజరు.

[illegible]

ద్రౌపదీవస్త్రాపహరణ కథ అసత్యము, ప్రక్షిప్తము

వ్యాసకర్త:
[illegible] వెంకటసుబ్బారావుగారు.

[illegible]

పాలిసీలు హాలీసానోములో ఇవ్వబడును

స్టార్ పాలిసీలు [illegible] అపాయకాల [illegible], ఆకస్మిక ప్రమాద మరణమువల్ల [illegible] లాభము, శాశ్వత అశక్తతా లాభములు, [illegible] గ్యారంటీచేయబడిన బోనసులు ఉండగను [illegible] లాభములు గలవు. [illegible] వ్రాయుడు.

స్టార్ ఆఫ్ ఇండియా ఐ. అండ్ జి అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి— హనుమకొండ (దక్కను)

[illegible]

[illegible]

[illegible]

నేను పైనిలయవార్షికోత్సవ సందర్భమున ప్రథమదిన కార్యక్రమము జయప్రదముగా జరిగినది. కార్యక్రమమును అనుసరించి గ్రంథాలయాధ్యక్షులగు శ్రీయుత యం. నర్సారెడ్డిగారు సభాసదులకు స్వాగతమొసంగుచు, పైలుమార్గమువచ్చుటకుముందు సంపాబాదుయొక్క వాణిజ్యోన్నతిని, తరువాత పతనమును పేర్కొని విద్యావిషయమునుగూర్చి ఇట్లుచెప్పిరి.

విద్య

"జాగీరువారు ప్రజలమేలు నెంచి దయార్ద్ర హృదయముతో నిచటనొక ప్రాథమికపాఠశాలను స్థాపించియున్నారు. కాని పురవాసులలో కొందరు వారిబాలబాలికలను పంపకుండుట విచారకరము. గవర్నమెంటు నాలుగువేలజనసంఖ్యగల సీగానుపున నొకనలుగు రున్నతపాఠశాలవిద్యార్థులు తేరనిన కళాశాలవిద్యార్థులసంఖ్య మీరే యూహించుకొనగలరు. దీనినిబట్టి విద్యాభిరుచి యీపురమున నెంతయున్నదో మీకువిశదము గాకపోదు. కొలదిమాసములక్రిందట విద్యాభిమానులు సుత్సాహపూరితులునను కొందరు పురవాసులే కొరలను దీసి పైచిరి. అనేకులు వారిబాలికలనందు బంపుచున్నారు"

అక్కడి గ్రంథాలయమునుగూర్చి చెప్పుచు, "౨౦ సంవత్సరములక్రిందట వనగా వాణిజ్యము బాగుగా సాగుచున్నప్పుడు గ్రామమున మాయీ బాలభారతీ యాంధ్రభాషానిలయమను పేరబరగుచున్న ఈ గ్రంథాలయమును స్థాపించిరి. నాలుగైదు సంవత్సరములవరకు మంచిస్థితియందుండెను. కాని వర్తకముక్షీణించుటచేతను అభిమానులలో ననేకులుపురమువీడుట తటస్థించుటచేతనూ మాయవలసివచ్చెను. కానిమాడేండ్ల క్రిందట మాలోకొందరుదీనిని పునరుద్ధరించిరి. అప్పటినుండియిటుల్లో వృద్ధిబొందుచున్నది. పురవాసులలో విద్యాభిమానము లేకుండ జెప్పకొనునంత విశేషవృద్ధిగాన్పింపదు వృద్ధిబొందకుండనుబోలేదు" అనిరి. ఉపన్యాసముగించుచు శ్రీయుత అక్కిరేపల్లి జానకిరామారావుగారిని అధ్యక్షపీఠమునకు ప్రతిపాదించిరి.

అంత జానకిరామారావుగారిని ప్రశంసించుచు స్వాగతపద్య పంచకము గ్రంథాలయోపాధ్యక్షులగు శ్రీయుత యం. ఆర్ చారిగారిచే జదువబడెను.

తర్వాత అధ్యక్షపీఠమునుండి శ్రీయుత అక్కిరేపల్లి జానకిరామారావుగారు తమదీర్ఘోపన్యాసమును గంభీరముగ జదివిరి. వారియుపన్యాసములో భారతదేశమునందు పాచీనహిందూయుగమందును, మహమ్మదీయ యుగమందును, గ్రంథాలయచరిత్రక్రమమును వర్ణించి ఆధునికకాలమున అమెరికాయందున్నట్టు అభివృద్ధి యందుండు ఇతరదేశములలోను, భారతదేశమందే అత్యభివృద్ధియందున్న బరోడా సంస్థానములోను గ్రంథాలయోద్యమముయొక్క అభివృద్ధి దశను, నిజాంరాష్ట్రమున దానిక్షీణదశను పేర్కొని, అట్టిక్షీణదశకు కారణములను తెల్పుచు తుదకు ఈక్రిందిసూచనలు చేయబడినవి

"మన రాష్ట్రమునందు ఆదర్శప్రాయమైన గ్రంథాలయోద్యమమునడుపుటకు కార్యనిర్వాహకులు పట్టుదలతో బనిచేయువారు కావలయును- గ్రంథాలయోద్యమమును జయప్రదముగా కొనసాగించి నిజాంరాష్ట్రాంధ్రులు తమయౌన్నత్యమునునిలుపుకొందురని నాయాశయము- ప్రతిగ్రామమునను నొకగ్రంథాలయమేగాక వీనియన్నిటిపై నొకకేంద్రగ్రంథాలయ మత్యంతయవసరము- ఈకేంద్రసంఘమువారు సంవత్సరములో ప్రతిగ్రామమునకువెళ్లి అచటిజనులకు విద్యయొక్క ప్రాముఖ్యతను వెల్లడించవలయును- అచ్చటలభించనిగ్రంథములు వీరలయందుబాటులోనుండుటకై కొన్ని సంచారగ్రంథాలయములుండి తీరవలయును- బాలబాలికలదృష్టి వారి బాల్యమునుండియే గ్రంథాలయములవైపు ఆకర్షించుటకు వారికచ్చట చిత్రచిత్రములుగల బొమ్మలుగలపుస్తకములను ప్రత్యేకముగా నుంచి పెట్టవలయును- అట్టిచిత్రములు వారలలోమనస్తత్త్వికలను వికసింపజేయునవిగానుండుట మంచిది- వీలున్న గ్రంథాలయావరణములో వారలకు క్రీడాసామగ్రుల నేర్పాట్లు యుక్తము. మహిళామణులకుగూడా పురుషులతో సమానముగా పుస్తకాలయములుండి లాభము నొందుటకు అవకాశము కల్పించవలెను- గ్రంథాలయములకు రాజాలని స్త్రీలకు సగ్రంథములను వారిగృహములకుబంపు నేర్పాటులజేయవలయును-

"మనరాష్ట్రమునందచ్చటచ్చట ఎన్నియో అముద్రితగ్రంథములుగలవు- ప్రతిగ్రంథాలయమట్టి అముద్రితపుస్తకములను తాళపత్ర లిఖితగ్రంథములను సమకూర్చి పండితులచే పరిశోధింపించి వాటినచ్చొత్తించునట్లు చేయవలెను- తన శక్తిలేకున్న వానిని భద్రముగా గాపాడిన చాలును-

"గ్రంథాలయములకు స్వంతభవనములుండుట చాలాముఖ్యము- ప్రథమమున వాని నిర్మాణమునకు స్వల్పధనమును వెచ్చించి గ్రంథములకు దట్టుబడికముగా ఖర్చుచేసిన చాలాబాగుండును- గ్రంథాలయమునకుసమీపమున ఎచ్చటను నీతిబాహ్యములగుపనులు కానుండవలయును- వీచవృత్తులవలంభించువారి గృహములుకూడా నుండగూడదు- మనదేశమునందు చాలామంది ధనవంతులకు దేవాలయములుకట్టించిన పుణ్యములభించునని యభిప్రాయము కాని గ్రంథాలయములుగూడా నట్టిసత్కార్యములలో చేరినవేయని గ్రహించుట యవసరము- మానవులసేవ చేసినవారే గాని భగవంతుడు సంతుష్టినొందడనుమాటను మరువగూడదు గ్రంథాలయమునడుచుటకు ముఖ్యముగా ధనసహాయము కావలయును- కొంతకాలమునాకు తెలిసిన ఎన్నియో గ్రంథాలయముల దీనదశకు ధనాభావము చే వారియాశయములన్నియును పూర్తిగాకము నుండె గ్రంథాలయములను పెట్టవలెనని వారనేకులగు గొప్పగొప్పశ్రీమంతులను ఈయుద్యమమునకు నిష్పాక్షికమైన బుద్ధితో సహాయమొనర్చుచుండవలయును-

"కొందరు ఈయుద్యమమును నామమాత్రముగా ప్రారంభించి చేయుచున్నారనియు... యుండును. ఈయుద్యమమున ... సర్కారువారి ప్రోత్సాహములు గా ... గుదుమని భావించుటకూడా కలదు. ... ప్రజల విద్యాభివృద్ధికి నిరంతరము కృషిచేయుచున్న యీయుద్యమము సర్కారువారియుద్దేశముల కప్రతికూలముగాను డనిక్కెవిధముతోడ్పడియే యనుకూలముగానున్నదని వారు తెలిసికొనుట యవసరము. ప్రతిసంవత్సరమును నూరులక్ష అరూపాయల విద్యాశాఖయందు ఖర్చుచేయుచున్న సర్కారువారి యీయుద్యమమునకు తగిన సహాయకారులై విద్యావంతులసంఖ్యను ద్విగుణీకృతము చేయుచున్నది గొప్పగొప్ప పట్టణములందు విశ్వవిద్యాలయములందు కళాశాలలయందు క్రమముగ ప్రతిపాఠశాలయందును సర్కారీగ్రంథాలయములుగలవు. ప్రతిగ్రామమున పాఠశాలలనిర్మించువిధి మనసర్కారువారు సెరవేర్చుకొనిరి. కాని ప్రతిగ్రామమున నొకగ్రంథాలయమును స్థాపించువిధి మిగిలియున్నది గలదు. ఈయుద్యమమును కొనసాగించి జయప్రదముగానడుపుచున్న ప్రభుత్వముగూడా సహాయము చేయుటయందు వెనుదీయరాదు.

గ్రంథాలయమునందు గ్రంథము లెంత ముఖ్యమో వార్తాపత్రికలుకూడా నంతే యవసరము. ప్రపంచజ్ఞానము సంపాదించుటయందు పుస్తకములకన్న వార్తాపత్రికలెక్కువ సాయమొనర్చును ప్రపంచమున నేమూలయందేమి జరుగుచున్నదో వార్తాపత్రికలు మనకు సర్వము తెల్లముజేయుచుండును. ప్రతిగ్రంథాలయము

ము-ంగు వికని గానుండవలయును. పత్రికలు సకాలమునకు వచ్చునటుల పరుపాయముల జే యవలయును. గ్రామమునందుండు ధనవంతులు ప్రతివారొకొక్కపత్రికను తెప్పించి వారు చదివినతర్వాత గ్రంథాలయమునకు దానముగా నిచ్చినచాలును.

గ్రంథాలయములందు మతవిచక్షణను తావెంతమాత్రమును నొసంగగూడదు. కొన్నిటికి హిందువుల గ్రంథాలయములనియు మరికొన్నిటికి మహమ్మదీయ గ్రంథాలయములనియు నామకరణము లొనరించి వివిధమతములవారిలో భేదభావముల బుట్టించినవారమగుదుము. అన్ని మతములవారును సోదరభావములనుజూపి గ్రంథాలయమునందు కలియుచుండవలెను. గ్రంథాలయమునందుండు పుస్తకాల యధిక సంఖ్య దేశభాషయందు లిఖింపబడినవిగానుండవలయును. అన్యభాషలను మనమెప్పుడు నిరసింపగూడదు. పట్టుదలయున్న యితరభాషలలోగల పుస్తకములగూడా జదువుట లాభదాయకము. మాతృభాషను మాత్రము కలలోనైనను మరువరాదు. అన్యభాషాజ్ఞానమును మనము పాశ్చాత్యులనుండి నేర్చుకొనవలసియున్నది. పాశ్చాత్యులు తమవిశ్వవిద్యాలయములందు ప్రపంచమునగల ముఖ్యభాషలన్నిటికిని తావొసంగుదురు. వారి గ్రంథాలయములందు అన్నిభాషల పుస్తకములుండును. వారు మనభాషల నత్యంతశ్రద్ధతో జదువుచుందురు. ఒకభాషలోనేని శాస్త్రగ్రంథము లింకొకభాషలో నున్నచో వానిని భాషాంతరీకరణ మొనరించి మనవాఙ్మయము నభివృద్ధికి దేవలయును.

"గ్రంథాలయమునందున్న గ్రంథములవిలువ పాఠకమహాశయులు తెలుసుకొనవలయును తాము ఆలయమునుండి దీసుకొనినగ్రంథముల చదివినతర్వాత జాగ్రతగా తిరిగి యిచ్చివేయక తామే యుంచుకొనకోరినను లేక యశ్రద్ధనెక్కడైన బారవేసినను వారు గ్రామమునగల తమసోదరులందరియెడల అన్యాయము చేయుచున్నారని గ్రహింపవలయును. తాము చదివిన గ్రంథము మంచిదైన తమసోదరులకు గ్రంథ మహాత్మ్యమును వెలిబుచ్చుచూ వారల తద్గ్రంథపఠనమునకు బురికొల్పుట ప్రశంసార్హము. తమతమ యిండ్లలో స్వంతపుస్తకములున్న గ్రంథాలయమునకు దానమొనరించిన తమసోదరులకు లాభము చేసినవారమగుదుము.

"గ్రంథాలయోద్యమము జయప్రదముగా నడుపుభారమును యువకులు తమభుజస్కంధములపై నిడుకొనవలసినను వారలతో నూతనోత్సాహ మంతరించవలయును. వారియందు జాతీయరక్తము ప్రవహింప వలయును.

"శలవులలో యువకులు గ్రామాంతరముల కువెళ్లి శ్రీమంతులును ఉదారస్వభావులును అగు దాతలయొద్ద తమ గ్రామ గ్రంథాలయముకై చందాలను విరాళములను ప్రోగుచేయుచుండుట లాభదాయకము. విరాళ వారలకెచ్చటనైన యడ్డువచ్చిన ఉత్సాహము మాత్రము విడువక పట్టుదలతో కార్యసాధనమునకు గడంగవలయును. ప్రజాహిత కార్యములకు దానమడుగుటయందు సిగ్గు సెంతమాత్రము దరిజేయనీయరాదు ప్రతియువకుడును నిత్య మొకగంట కాలమైనను గ్రంథాలయమున గ్రంథ కాలక్షేపమునందును వార్తాపత్రికా పఠనమునందును గడుపుట వారివిధియని తలంపవలయును. ఆంగ్ల సారస్వత సామ్రాట్టగు జాన్సన్ ఒకపుస్తకము నమ్ము వానిపుత్రుడు. ఎవ్వరును కొనక మూలయందు ఒడి జీర్ణించిపోవుచున్న పాత్రములన్నటిని చదివి ఒకనాడు ఆంగ్లవాఙ్మయపీఠము నధిష్ఠించి నిరుపమాన కీర్తిపరుడయ్యెను- ఇట్లు కేవలము పాఠశాలలయందు విద్య నభ్యసింపక గ్రంథాలయములవలన విద్యగడించినవారి నిదర్శనము లెన్నియేనిగలవు. ప్రతి యువకుడు గ్రంథాలయ రహితములగు గ్రామములు అడుగోయి యచ్చటివారిని నిద్రమేల్కొలిపి ప్రపంచ మెంతదవ్వేగినదో కనుగొనినట్లు ఒనరింప వలయును.

ప్రతిగ్రంథాలయమును సక్రమపద్ధతులపై ప్రజలకనుకూలముగా నడుపుటకై గ్రంథాలయ కార్యనిర్వాహకులులే కాల పాత్రముల ననుసరించి నియమావళిని నిర్ణయించుకొన వలయును,"


తుదకు మ-ఘ-వ- నిజాం ప్రభువుగారికిని షంషాబాదు పురముయొక్క జాగీర్దారగు మొయినుద్దౌలాగారికిని ఆయురారోగ్యైశ్వర్యము ల నొసగుటకై భగవంతుని ప్రార్థించుచు ముగించిరి,

* * * *

పిమ్మట గ్రంథాలయ కార్యదర్శియగు యం. భోజరెడ్డిగారిచే ఆ గ్రంథాలయము యొక్క [illegible] సం॥పు నివేదిక చదువబడెను-

నివేదికవత్సరములో క్రొత్తగా [illegible] సభ్యులగ చేరిరి, పాతవారియవుడు చాలించుకొనగా సంవత్సరాంతమున [illegible] మిగిలిరి- క్రొత్తగా కొనటవల్ల [illegible] గ్రంథములు చేర్చబడెను- మి

౩వ కాలంక్రిదచూడుడు



రజస్వలావివాహముకాదు —బాల్యవివాహములే

మ. రా. శ్రీ. గోలకొండ పత్రికాధిపతిగారికి: అర్యవర్యా!

మీపత్రిక ౧౧వ సంపుటము ౯౨- సంచిక ౨౧వ ఖుర్దాదు నాటి ౩వ పేజిలో ఆంధ్రోద్యమ ప్రచారమను శీర్షికక్రింద జిల్లాప్రచారకులు [నల్లగొండ] తమనివేదికగా కదిబండగ్రామము. మ. రా. రా. శ్రీ కార్పరాజు వెంకటరాఘవరావుగారి సోదరులపుత్రికల (రజస్వల) వివాహములని.........జరిగినట్టుల ప్రకటింపబడినది. పైరెండువివాహములును సనాతన వైదిక సాంప్రదాయానుసారము. రజస్వలావివాహములుగాక రజస్వలా పూర్వబాలికావివాహములే. ఇట్టివివాహములలో నేను స్వయముగా పాల్గొనినాడనుగాన పైవిషయము తాముశ్రద్ధగా రాబోవుపత్రికలో సవరణగావ్రాసి సహితవసంస్కార అల్లకల్లోలములార్ప ప్రార్థింపుచున్నాను.

ఇట్లు
బోయినేపల్లి వెంకటరామారావు

హరిజనసేవకసంఘము స్థలముమార్పు

హరిజనసేవకసంఘము యింతవరకు కాచిగూడాలో మొఅజంజాహిరోడ్డు నానుకొని వుంటున్న సంగతి అందరయెరిగినదే. ఇప్పుడు అనగా ౧౬-౬-౧౯౩౭వ తేదినుండి హరిజనసేవకసంఘమును బాకారముపోవు మార్గములో "లక్ష్మీరిబాగు" లోనికి మార్చినాము. గాన హరిజనసేవక సంఘముతరఫున సలహోపొందదలచినవారుగాని పనిగలిగినవారుగాని యికమీదట యీక్రింద వ్రాయుచిరునామాకు రాగలరు. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపువారుకూడా యీచిరునామాకే వ్రాయగలరని కోరుచూ ఈ పత్రికాముఖమున తెలియజేయుచున్నాము,

అడ్రస్:- హరిజనసేవకసంఘం- లక్ష్మీబాజా బాకారంరోడ్డు, హైదాబాదు- దక్కన్.

ఇట్లు
రావి: నారాయణరెడ్డి
అధ్యక్షులు.
హరిజన సేవక సంఘము.

—లకొలం తరువాయి

తమువిూద అంధ్రము౩౨౦, ఉర్దూ ౯, అరవము ౩, హిందీ౩ గ్రంథములుండెను-

నివేదనవత్సరములో ౨౪ మంది సభ్యులు ౨౩౦గ్రంథములజదివిరి-సంవత్సరాంతములో సభ్యులవద్ద ౨౪గ్రంథాలుండెను-

అంధ్రపత్రిక, కృష్ణాపత్రిక, గ్రంథాలయ సర్వస్వములు తెప్పించ బడుచుండెను- గోలకొండ, రయ్యతు, భారతి మాసపత్రిక దానముగా లభించెను-

సంవత్సరము రూ౯౫లవిలువతో ప్రారంభమయ్యెను- రూ౨౫౫-౧౪-౦లు అదాయము, రూ౨౨-౩-౦ లు వ్యయము- ఖర్చులో రూ౧౨౪లు వార్షికోత్సవమునకని తెలుపబడినది-ఆదాయములో దానములవల్ల రూ-౧౪౧ రాఅణాలు- వచ్చెను-

కార్యనిర్వాహకసభలు జరిగెను-

నివేదికాంతమున గ్రంథాలయము యొక్క ప్రకాశమునకు తోడ్పడినవారల కందరికిని కృతజ్ఞతావందనము లర్పించుచు, గ్రంథాలయమునకు సొంతభవనము సమకూర్చుటకై ఉదారులతోడ్పాటు ప్రార్థించబడినది.

పిచ్చికుక్కలు. నక్కలు. తోడేళ్ల కాటులకు మందు ధర్మము

పిచ్చికుక్కలు, నక్కలు, తోడేళ్లుకరచినవారికి పాల్వంచతాలూకా వరంగలుజిల్లాలో చేరిన అశ్వారావుపేట గ్రామములో వుచితముగా మందులుయివ్వబడును-పూటపూటకు మందుతీసుకున్నచాలును, ఏవిధమయిన పథ్యములేదు- పిచ్చికుక్కలుకరచినవారికి గాయమమాని నతరువాత యెన్నటికిని పిచ్చియెత్తదు-ప్రాణాపాయముండదు- ఇక్కడికిఅనేకులువచ్చి ఔషధములుసేవించి వెళ్లుచున్నారు- వి. పి. ద్వారా మందుపంపుటకవీలుండదు-

అడ్రసు

ఖమ్మంమెట్టువరకు రయిలుమీదవచ్చి అక్కడనుంచి బస్సుమీదతిన్నగా అశ్వారావుపేటకు ఒక్కరోజులో రావచ్చును_

ఇట్లు సెక్రిటరీ
వెంకటాద్రిమన్నసింహ్వ
రాయాంధ్రభాషా నిలయము
అశ్వారావుపేట-

కాపుసోదరుల కొరకు విజ్ఞప్తి

మనహిందూసమాజిక అభివృద్ధి క్షీణించుటకు ముఖ్యకారణములలోనొకటి వరకట్నములు- దేశములో యీదురాచారమువలన యెన్నివిపాదములు కలుగుచున్నను, కొందరు ఆదానిని నిరాటంకముగ సాగించుచుండిరి_ ఇది పెక్కురు ఆడపిల్లలుగల సామాన్యకుటుంబీకుల అధోగతికికారణము- అట్లయ్యు. స్వార్థపరుల గుధనికుల కఠోరకర్ణములందు వరకట్నముల విషాదగీతములు చొచ్చుటలేవు- వారి హృదయములందు దాక్షిణ్యమునకుతావులేదు- "పిల్లికిచెలగాటయినను యెలుకకు ప్రాణసంకటు"మని గ్రహించుటలేదు- శాసనసభలలో వరకట్నములు నిర్మూలింపచట్టములు తేబడుచున్నను,మన ధనికులమనస్సున కెక్కునంత బలముగ లేవు- హిందువివాహములందు వరకట్నమునిషేధించుచున్న డాక్టర్ ఖరేగారి చట్టము ప్రభుత్వమువారిఅంగీకారముబడసెనని "యునైటెడు ప్రెస్సు"యిదివరకే తెలియజేసెను-

ఇట్టివిషాదపరిస్థితుల నిర్మూలింప సాధనము మనకు ముఖ్యఅవసరమైయున్నది- మనప్రార్థనల అంగీకరించరనుమాట రూఢీ- అయినను వరకట్నములతో జరుపబడుచుండు బాల్యవివాహముల విషయములో శ్రీహరివిలాస్ శారదగారి చట్టముక్రింద తగుచర్యలనుతీసుకొని యీవిధముగనైనను యీదురాచారము యొక్క నిర్మూలమునకైతోడ్పడి, సమాజమును అభివృద్ధిచేయగలందులకు దయార్ద్రహృదయులగు సత్పురుషులను ప్రార్థించుచున్నారము-

సికింద్రాబాద్ } ఇట్లు
కాపుసంఘ సంస్కర్తలు.

బీజ్ బంద్

మద్రాసు ఆర్యవైద్యాశ్రమంవారి ప్రసిద్ధికెక్కినమందు.

నీరయిన వీర్యమును గట్టిపరచును. నపుంసకత్వమును తొలగించును. సంసారసుఖమునిచ్చును. సంతానవంతులుగ జేయును.

20మాత్రల సీసా1కి రు2-8-0 వి.పి.చార్జికేరు.

ఆంధ్రశ్రీకంపెని
[illegible] ఇస్మాయిలుబజారు
హైదాబాదు-దక్కన్.

భారత సేవాసదనము

ముషీరాబాదులో వున్న ఈసంస్థను గురించి సోదరసోదరీమణు లెవరో గాని నేటికినీయుండు పూర్తి అనుగ్రహము కలిగి ౧౭-౫-౧౯౩౭ తేది సోమవారము గోలకొండపత్రికకు పంపిన ఆర్టికలు యొక్క అభిప్రాయము చాలా కొని యాడతగియున్నది. గాని వారి పేరు,వూరు ఏమీ తెలుపకుండా, తెలిసీ తెలపనిసంగతులు ఇంట్లో వంటమనిషిని, తల్లిపిలతిల్లులని, పనిమనిషిని, ఒకయువతియున్నదని, కెసంవత్సరముల మొగ పిల్లవానిని ఆడపిల్లగాను మార్చి వ్రాయుట చూడగా, వ్రాసిన సంగతులన్ని ఇట్టివేనని తెలుసుకోవలసియుండును-ఈ సంస్థలో వివాహము జరుగుటచేత నీరసితగతులు తెలుసుకోనవలెనని ఇచ్ఛగలవారలకు తెలుపువదేమనగా, గరీబులుగాని, అనాథలుగాని ఈ సంస్థయొక్క సహాయమునుకోరి ఇందు వారిబాలబాలికలను పనవిసయెడల వారివారి కులమర్యాదానుసారము సనాతనధర్మానుగుణ్యముగా వివాహోపనయనాదిక్రియలు జరుపబడును మహాఘనతవహించిన నిజాంప్రభువుగారి ద్రవ్యసహాయము సంభాషలను పొంది రజతోత్సవ చిహ్నముగ ౧౫-౨-౧౯౩౭ తేది ఇదేసభలలో బొమ్మకట్టి ౧౫-౨-౧౯౩౭ తేది గోలకొండపత్రికలో ౫-౩-౧౯౩౭ తేది బులిటన్ పేపరులో ౧౯-౩-౧౯౩౭ తేది ఆంధ్రదినపత్రికలో వెల్లడిచేసియుంటిమి- ఇస్తేవారు కూడా అందరికి ఇచ్చియుంటిమి- తెలవనివారు తారిఖువారిపత్రికలు చూచినయెడల తెలవగలదు- ఇంకొసం దేహమున్నవారు ఈసభకువచ్చి తెలుసుకొనవచ్చును. ఏసభలలో స్థాపించి ప్రదర్శింటిచియుంటిమో ఆదేసభలలో వున్నదిగాని, ఇపుడిపరకుమార్చినట్లు, నాలుగోదఫా మార్చినట్లు వ్రాయుట నేది మా సంస్థ కానేరదు. భారతసేవాసదన సంస్థను గురించి అయినా వ్రాసినవారకెమో అని నానివేదన-ఈసంస్థ పట్టణమునకు దూరముగా వున్నందుకు ఆక్షేపణీయముగా వ్రాసియుంటిరి. స్వయంపోషకముగా రహస్యాంశాలో జనుపవలసిన సంస్థయని నేను చనువరలకు వేరే తెలుపవలసినఅవసరం లేదు-బాశేహాకూమతుద్వారా సర్కారునుంచి ౫౦-౦-౦ మద్దతును పొందినమాట నిజమయిన సంగతి అయియున్నది-అయినను ఈసంస్థ స్థితిగతులు యావత్తువివరములు సర్కారుకు తెలుపుమనుటయు,ప్రతి జనవరికిఫస్టుకు ఈసంస్థ యొక్క ఆదాయవ్యయములు వెల్లడి చేయబడునుగన్న సంగతిఆంధ్రదినపత్రికలో మాదిగూడా, ఇప్పుడే ముమ్మల జమాఖర్చులవివరములు తెలుపుమనియునలుగురు మెంబర్లనుఏర్పరచి కమిటీలో షరీకు చేయుమనియు తెలుపుచు,దాని ఆదాయ వ్యయములు గుర్తించదలచిన పెద్దలు యావన్మంది ఇందుపూర్వకముగా తెలుసుకోనేది. ఈసంస్థ ఇప్పటివరకు సర్కారునుంచి పొందిన సహాయంతప్ప ఇతరుల ఎవ్వరిసహాయముగాని చందాలనుగాని పొందలేదు, పొందుటలేదు- ఈ సంస్థయందు ఆశ్రమానముగలవారు ఎవరయినా సహాయము చేసినయెడల వారె దానికి మెంబర్లుగా చేర్చుకొనబడుదురు-ఈసంస్థ తరఫునుంచి చందాలు చేయవలయునని తలంపుగూడా ఇప్పటికిలేదు- అపత్యాధితలగు స్త్రీలుగాని అనాథ బాలబాలికలుగాని నిరభ్యంతరముగా ఇందుప్రవేశింపవచ్చును-ఈసంస్థ సహాయమును కోరివచ్చినవారివల్ల ద్రవ్యసహాయము కోరబడదు - గరీబులకు ధర్మముగానె ఔషధసేవ చేయబడును-ఈసంస్థ ముఖ్యోద్దేశము ఇదిఅయియున్నది-

ముషీరాబాద.
హైదరాబాదు-దక్షిన
౧౫-౨౦ ఇంటి నెం.

డాక్టరు
డి. పి. దేవి,
పి. ఎం. ఎస్.
భారత సేవాసదన
సంస్థాపిక.

హిందూబాలికా వసతిగృహము

౩-౫-౩౭ గోలకొండపత్రికలో ప్రకటించినప్రకారము వసతిగృహప్రయత్నములో నున్నాను. ఒకటి రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చినవి.అందరును అభిమానించి విద్యావిషయకసహాయకసంస్థయగు నీకార్యమున మాకు తోడ్పడ ప్రార్థితులు.

ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినగాని యింటియద్దెయును, నౌకరుల (వంటవారియొక్కయును సేవకులయొక్కయును) జీతములు పోగా భోజనాది వ్యయములను సరిపోవు గనుక విద్యాభిలాషులగు తలిదండ్రులును బాలికలసంరక్షకులును వెంటనే తమతమ బాలికలను చేర్చ ప్రార్థితులు. ఇంతేగాక నీకార్యమునకు నారంభవ్యయములు చాలయుండును గనుక నిజాము రాష్ట్రీయులును, హైదరాబాదు నగర పౌరులును ధనసహాయము తమతమ యిష్టానుసారము చేయ ప్రార్థితులు.

ఇట్లు విన్నవించు వ్యవస్థాపకులు
టి. వరలక్ష్మమ్మ,
నడింపల్లి సుందరమ్మ,
౪౯ సుల్తాన్ బజారు, హైదరాబాదు

హైదరాబాదు ఆర్యవైశ్య తాత్కాలిక సంఘమువారికి ఒకవిన్నపము


ఆర్యులారా,

పైసంఘ అధిపత్యమున అయిదు, ఆరుమాసములనుండి సమావేశములు, సభలు జరుపుచు కొంత ప్రబోధము కలిగించినది సంతోషవిషయమే కాని పనియేటులు జరుగవలయునో అటుల జరుగుటలేదు. కావున పైసంఘము వారు కొంత తీవ్రముగా కృషి సల్పి ఒక మహాసభ జరిపి [illegible] తెల్పుకొని పనిప్రారంభించినయెడల మన సంఘము ముందంజవేయగలదు. కావున వెంటనే ప్రయత్నించిన చాలా బాగుండునని నా అభిప్రాయము.

రెండవది ఆర్యవైశ్య మహాసభ యారాష్ట్రములో [illegible] ప్రయత్నించి వారిద్వారా సంఘములో [illegible] నముకలిగి మనకొన్ని కమయములు [illegible] [illegible] జరుగుచుండుటవలన [illegible] ఆహ్వానసంఘము [illegible] జరుగుచుండుట యేమివేళరని [illegible] చేసుకొనవలెను [illegible] చినవిషయములను [illegible] తెల్పుకొని సంఘమును [illegible] దంజవేయుటకూడ ముచితమనీ నాసోదరులను ప్రార్థించుచున్నాను [illegible] అందరికి [illegible] అన్నివిషయములలో వెనుకబడియుండుటకన్న [illegible] లేదు. కావున నా వైశ్యసోదరులు [illegible] మేల్కొని [illegible] తెల్పుకొని సంఘాభివృద్ధికిని దేశాభివృద్ధికిని, మతాభివృద్ధికిని ప్రయత్నించవలెనని విన్నవించుచున్నాను.

ఇట్లు
అల్లాడివీరయ్య గుప్త,
[illegible] (నిజామాబాదు)

[illegible] నారాయణ జి
[illegible] వ్యాపారులు
[illegible], హైదరాబాదు
[illegible] ఆని, [illegible] అగరు [illegible] ఫలములు, [illegible] [illegible]



గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ర వైశాఖ శు॥ ౧౪

సోమవారము

సర్కారి బాడుగ ఇండ్లు

నేడు మన భారత దేశములో స్థితిఎట్లున్ననను, బీదల అవసరములను తీర్చుటకే ప్రభుత్వములు ఎంతో మంద ముగాగాని కదలవు. కదలి,తీర్చిన తర్వాతగూడ ఆలాభము బీదలకు లభించకుండ తన్నుకొని పోవుచున్నది. అందులో మన హైదరాబాదు నగరమందు ప్రభుత్వము వారిచే బీదలభారములను తగ్గించుటకై కట్టబడిన బాడుగఇండ్లసంగతి మరీ విచారముగనున్నది.

మన ప్రభుత్వమువారు ఏర్పరచిన నగరాభివృద్ధి శాఖవారు మలక్పేట, నాంపల్లి మల్లేపల్లి మున్నగు స్థలముల యందు నగరములో నివసించవలసివచ్చు బీదజనులకు ఇండ్లబాడుగలభారమును తగ్గించుటకై ఆరోగ్యానుకూలమైన వసతులుగల, వైశాల్యమునుబట్టి మూడుతరగతుల, చౌకబాడుగఇండ్లను కట్టించియున్నారను సంగతి అందరికిని తెలిసినదే. ఈయిండ్లలో కొన్ని బీదవారలనవీలులేని వారలకు కూడ వచ్చియున్నవి. కాని ఇంతకంటె ఎక్కువ ఆశ్చర్యపడదగు విషయమేమన, ఈ యిండ్లను ఖాళీ చేయవలసి వచ్చినపుడు అందలి వారలు కిరాయనామాలోని షరతుల ప్రకారము ఇండ్లను ప్రభుత్వమువారి వశముచేయక తమ పేరనే యుంచుకొని సర్కారిబాడుగఇండ్లు కావలయునని వచ్చువారలకు తరగతినిబట్టి రూ ౧౦౦ల కో, రూ ౨౦౦ లకో, రూ ౩౦౦ లకో అమ్మకము పెట్టుచున్నారు. ఇదివరకు ఈవిధమైన అమ్మకములో ఇండ్లుకొన్న వారలున్నారు. ఇపుడు ప్రభుత్వపక్షము న యథార్థము కనుగొనుటకై ఎవరేని గూఢచారాధికారి(ఖుప్యా) మల్లేపల్లి, నాంపల్లి ప్రాంతములలో రహస్యముగ విచారించినయెడల దీనినిజము తెలియగలదు.

సాధారణముగా ఇట్లునిజముగాతమ నివాసిఇండ్లను అమ్ముచు, దరిద్రులకు సహాయము చేయవలెనను ప్రభుత్వోద్దేశ్యమునకు విరుద్ధముగనడచు కక్షితులను ప్రభుత్వాధికారులుబహిరంగముగ అడుగుచో,వారలుతమకు ఇల్లునమ్ముటయుద్దేశ్యమేలేదనియు, ఇల్లుతమకే అవసరమనియుచెప్పి రహస్యముగ మరల అమ్మకపు బేరములను సాగించుచునే యుందురు. రెండేండ్లక్రిందట ఒకసారి ఇట్టిబేరములు ఘోష అధికముగానున్నపుడు మేము ప్రభుత్వ-బాడుగు అధికారులదృష్టిని ఈ [illegible] మరలించుచు ఒక [illegible] వ్రాసియుంటిమి. ఇపుడు మరల ఈ ఘోష ప్రబలియున్నది రోజుకొక యిల్లు అమ్మకమునకు వచ్చుచున్నది. కాని అధికారుల వారల దూరదృష్టి లేమిన ఈసారి [illegible] వారలు అంత ధారాళముగా [illegible] లేదు. ఒకప్పుడు [illegible] కిరాయియిండ్లు డబ్బుపెట్టియైన ను సంపాదించవలెనని ప్రోత్సాహ [illegible] చుండినంత బేరమిపుడు నడచుటలేదు. కాని అమ్మకపు ఘోషలు తగ్గిపోలేదు.

ఇదివరకే అన్యాయమైన విషయము. దీనికిసంబంధించిన అధికారులుఇప్పుడు వెంటనే శ్రద్ధవహించవలెను. గూఢచారులను బంపి ఇట్టిఅన్యాయములను బైటకీడిసి కఠిన చర్యతీసికొనవలెను. లేనిచో హైదరాబాదు నగరములో సర్కారి కిరాయియిల్లు అవసరమైనపుడు సంపాదించుకొని, తాను వ్యక్తిగా కొంతకాలము ఉండవలసివచ్చిన ప్పుడు ఆయిల్లును ఇంకెవరికో రూ ౧౦౦ల కో, రూ ౨౦౦ లకో అమ్మి బీదజనులను నష్టపరచుట ఇక నెంతకాలమిట్లు సాగవలెను? ఈలంచగొండితనమును ఉపేక్షించిన ఇంకను మన హైదరాబాదు జీవనము చాలకలుషితము కావచ్చును. గూఢచారాధికారులు లోతుగావిగి విచారించిన ఈఇండ్లవిషయములో ఇంకను చిత్రవిచిత్రములగు అన్యాయము లు బైటపడవచ్చునని మా అనుమానము.

ప్రభుత్వ విధానము

కౌన్సిలుసభ్యులకు ప్రభుత్వ పక్షమున మోటారుమరియు రు.౧౦౦ లు అలవెన్సు ఇవ్వవలసినదిగా రాజ్యనిర్వాహకశాఖద్వారా ౩౪ఉ. ఫ. ఖుర్దాదు ౧౬వ తేదినాడు శ్రీ ప్రభువుగారికి విన్నవించుకొనబడెను. దానిపై ౧౩౫౬ ఉ వ హిజ్రి సఫరుల్ముజఫ్ఫర్ ౧౪వ తేదినాడు శ్రీ ప్రభువుగారీక్రిందివిధముగ ఫర్మానుగావించిరి.

"కౌన్సిలుసభ్యులకు వారివిధుల ననుసరించి జాగీరుదారులు, మన్సబ్‌దారులు మొదలగు ఆధారమేర్పడియున్న వారుతప్ప తక్కిన్వారికి ప్రభుత్వపక్షమున ఒకమోటారుకారు మరియు రు. ౧౦౦ లు అలవెన్సు, వారుతమ ఉద్యోగములో నున్నంతకాలము ఇచ్చుచుండవలెను."

జంతు హింసాభియోగములు,
పదోజులో ఆరోజే తీర్పుకావలెను

హైదరాబాదు, తీరు ౧౪

జంతుహింసా నివారణ చట్టమునకు విరుద్ధముగ జరుగువాటిపై చర్యగైకొనినపుడు అభియోగములతీర్పులు చాలాఆలస్యముగా జరుగుచున్నటుల మరియు జాప్తాపోజ్దారి దఫా (౨౪౨) జమగె [వాప్]ననుసరించి టూకీగా విచారణచేయబడుచున్నటుల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి తెలియవచ్చినందున,ఇకమీదటఇట్టి ఫిర్యాదునకు సమయముచిక్కుచుండునట్లును, ఏ రోజు అభియోగములు ఆరోజేతీర్పుచేసి అభియోగమును కొట్టివేయవలెననియు, ఆపియుంచవలదనియు ఆజ్ఞాపించిరి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తరచుగామనము రైలు ప్రయాణములలోను మోటారుప్రయాణములలోను, ప్రయాణీకులు తమడబ్బును పోగొట్టుకొని చిక్కులిడిచారించి నష్టములపాలగుట చూచుచునేయున్నాము ఈ నష్టము లేగాక నగదురూపాయిలు మోసికొనిపోవుట, అవి ఎవరైనను దొంగిలింతురేమో యను భయముచే నిద్రకూడమానుకొని రాత్రులంతయు ప్రయాణములో మేల్కొని యుండుట చాలకష్టము.

ఇట్టి కష్టనష్టములబారినుండి తప్పించుకొని సుఖముగా ప్రయాణము చేయదలచువారు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ఇండియా వారు మనకొరకు కల్పించిన "ప్రయాణీకుల చెక్కులు" నుపయోగించుకొనిన నిర్భయముగా ప్రయాణము చేయవచ్చును. ఈచెక్కులు సెంట్రల్ బ్యాంకుయొక్క ఏబ్రాంచీలలోనైనను నగదుకుమారును. ఇదియుగాక ఈ చెక్కులు పెద్దపెద్ద హోటళ్లు మరియు మొదలైనస్థలములలో గూడ కరెన్సీనోట్లవలెనే చెల్లునట్లుగూడ ఏర్పాటు చేయబడుచున్నది.

ఎండవేడిమి

హైదరాబాదులో

తీరు ౧౨--౧౧౦ డిగ్రీలు
తీరు ౧౩--౧౧౦ డిగ్రీలు
తీరు ౧౪--౧౦౭ డిగ్రీలు.

బొంబాయిలో హైద్రాబాదీయుని పత్రిక

హైదరాబాదు, ౧౨ తీరు

"అలాజం" వారపత్రికయొక్క పూర్వపు సంపాదకుడును, అజంన్యూస్ సర్వీస్ యొక్క సంపాదకుడునునగు హకీం అన్సారిగారు కొలది దినములలోనే బొంబాయినుండి ఒక దినపత్రిక, వారపత్రిక, మాసపత్రిక వెడల తీయుదురు, అందుముఖ్యముగా నిజాంరాష్ట్ర పరిపాలనావిషయములును, తత్సంబంధమైన ప్రచారమును జరుపుచుందును. విదేశములో పత్రికను స్థాపింపబూనుకొనిన హైదరాబాదీయులలో వీరేప్రథములు, ఈపత్రిక శాఖయొకటి హైదరాబాదునందు పత్తర్‌గట్టి సర్ యాబిల్డింగు (అలాజంయొక్క పూర్వపు కార్యాలయము)లో ఏర్పరచనున్నారు.

మహసూలుకు బదులు జుర్మానా

ఒకడు కొన్ని నవరసులు మహసూలుచేయించకనే తప్పించుకపోవుచుండగా సు. కపుశాఖ గూఢచారులు అతనిని అరెస్టుచేసి హైదరాబాదు మహసూల్ఖాన మొహతెమీం మౌల్వీదోస్తు అలీఖాన్ గారివద్ద నివేదించిరి. అట నేరస్థునికి రు.౬౦లు జుర్మానావిధించిరి.

నాకపోకలు

అర్థిక శాఖమంత్రియగు నవాబు ఫఖరు యార్‌జంగుబహద్దరుగారు ప్రస్తుతము పూనాలోనే యున్నారు. వీరు అక్కడనే ప్రభుత్వ కార్యకలాపములు జరుపుచుందురు.

జిల్లారత్నశాఖ మహోద్యోగుడగు హాలిన్స్ గారు ౧౯౩౭ జూన్ ౧౧వ తేది ఇంగ్లాండు నుండి నగరమునకు విచ్చేయుదురు,

నవాబు మొయీనుద్దౌలా పాయెగా మీర్ మజ్లిస్ అగు నవాబు ఆగాయార్జంగు బహద్దరు గారు వేసవికాలమును గడపుటకు ఊటికి వె

౩ చూ.



రా. యోగ్యశీలాదేవి, బి ఏ;

ఈమె సికందరాబాదు పురనివాసి. శ్రీయుత ఆర్ కె వాసుదేవ మొదల్యారు రిటైర్డు సబింజనీయరు గారి కొమార్తె. తొమ్మిదిసంవత్సరముల వయస్సునందు ఇంగ్లీషుభాషనుప్రారంభించి ౧౯౩౬ స॥ నిజాం కాలేజినుండి బి ఏ పట్టపు పరీక్షయందు ఉత్తీర్ణురాలైనది. ఈయమవయస్సు ౨౧ సంవత్సరములు. ఎనుబదిసంవత్సరములనుండి నిజాంరాష్ట్రములో నివసించుచుండు [illegible] చేరినకొట్టె "మొదల్యారు" యందగు [illegible] తలు, అర్థశాస్త్రము (Histories & Economics) లో ఆనర్సు పొంది ఎల్. టి. పరీక్షకై మద్రాసులోనైనను, రాజమహేంద్రవరములోనైనను చదువబోవుచున్నది. ఈ రాష్ట్రమందు "మొదల్యార్" శాఖలో పట్టపు పరీక్షనిచ్చిన మొదటికన్య ఈమెయే. మ ఘ. న. నిజాంప్రభువుగారు స్త్రీ విద్యోన్నతికై కన్యలకు విద్యార్థివేతనముల నిచ్చుచున్నారు. ప్రభుత్వమువారు అనుగ్రహించి ఈమేధావినికి ప్రోత్సాహరూపముగా మరియున్నతవిద్యకై వేతనమునిచ్చి చదివించిన ఉత్కృష్టయగు ఉపాధ్యాయినియై ప్రభువుగారి బాలికల ఉన్నతపాఠశాలలలో గాని కాలేజీలలో గాని ప్రవీణతతో సేవజేయగలదు.

నిజామాబాదుజిల్లా మెదకు సూబాలో చేర్చబడుట

నిజామాబాదు జిల్లాను మెదకు సూబా అధికారము క్రింద ఉంచబడుటకుగాను ప్రభువుగారు ఫర్మానుప్రసాదించియున్నారు. ఇందుచే నిజామాబాదుజిల్లా రైతుల మీజ ఫలరూపము దాల్చనదవవచ్చును. ౧౩౪౭ ఫ.ఆమర్దాదునుండి ఆజిల్లా పరిపాలన కార్యకలాపములు మెదకుజిల్లాకు సంబంధముతో జరుగుచుండునని నమ్మవచ్చును.

ప్రభుత్వోగియైన గైర్హాజ్రీ

హైదరాబాదు, తీరు ౧౪

న్యాయశాఖలో రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుయొక్క ఉపశాఖమంత్రిజం మౌల్వీఫజలల్లా గారు మొన్న సెలవంగతులైయుండిరి. కావున విన్నవేహారిస్థానము పూరించుటకు ఏర్పాట్లు జరుపుసందర్భములో అవసరమునైతేగారిని నియమించిరి. వీరిస్థానములో, యు. పి. రాష్ట్రీయుడు, ఇస్మాయిల్ ఖాన్ అనువారిని ఏర్పరచిరి. వీరివేతనము రు. ౨౦౦—౧౫౦. వీరు ప్రస్తుతము తమజన్మస్థానమందే కలరు.

గోరీకై వెయి రూపాయిలు

హైదరాబాదు, దోస్తానిగోరి పునరుద్ధరణకై ౧౦ వేయిరూపాయిలు వాలీలు ప్రభుత్వము వాగ్దానికరించిరి.

[illegible]

గ్రంథాలయముల క్రమవికాసచరిత్ర

శ్రీయుత అక్కినేపల్లి జానకిరామారావుగారు

ఇది షంషాబాదు గ్రంథాలయ వార్షికోత్సవ సందర్భమున శ్రీ అక్కినేపల్లి జానకిరామారావుగారిచే యొసగబడిన ఉపన్యాసమందలి భాగము.

హిందూపూజారులు దేవాలయములయందు పుస్తకములను కాపాడుట మతసాంప్రదాయకముగా దలంచుచుండిరి. బౌద్ధసన్యాసులు తమ మతగ్రంథములను విధిగావ్రాయుచూ వచ్చిరి మతగ్రంథరక్షణమందు జైనభిక్షువులుగూ[illegible] శంసనీయులని చెప్పవచ్చును.

తాజములు సంస్[illegible]

సువర్ణాక్షరము[illegible]

రాజగు వి[illegible]

నవరత[illegible]

గ[illegible]

చాలావరకు ప[illegible]

చేయిం[illegible]

...లవద్దకువచ్చిరి. వారు యాగ్రామమును
మంచున్న నాగారమునకువెళ్ళి హరిజ
...దీయమువాకను చూపించి యేమిఉపదే
...ంతవరకు తెలియలేదు. కాని వారికి
...చేసితృప్తిపరచిరి. ఆట్టికొత్తతురక
...నిర్మాణనిమిత్తమై ప్రతివానికిని ౨౦
...పాయిలచొప్పున దానము చేయు
...గాన మొసంగిరని వదంతి - పైజం
...కూరు, మల్లముపల్లి, హాసన్ పర్తి
...ల సంచారము చేయుచు ...
...ని తెలిసినది - హరిజనుల మధ్య
...మత ప్రచారము జరుగు
...టివారు పై
...వైదిక మతో
...నేడుపరి
...

గొప్ప వేలము

నవాబు మహసనుల్ముల్క్ మర్హుంగారి కోఠీ

ఆబిద్ రోడ్ హర్రాజుఖ లో

గా॥ రజబు తేది ౨౩ వ తేదిగ౦ హి॥ రబ్బీలవ్వల్ ౧౨ వ తేదినాడు ఉదయము ౧౦ గంటల నుండి ప్రసిద్ధిజెందిన కార్ఖానాలలో సిద్ధముచేయబడిన వెలగల ఫర్నీచర్లు — మాడర్న్ ఫర్నీచర్లు, కూర్మి మాంఘర్ని చర్లు ఒకే స్ఫటికపురాయితో మలిచి సిద్ధముచేయబడిన వస్తువులు, బరవుచేయు క్రొత్త ఎన్నిముట్లు, రేడియో సెట్లు, హిజ్ మాస్టర్ వాయిస్ వారి గ్రామఫోనులు, ఇంగ్లీషువాయిద్యములు, ఎలక్ట్రిక్ పంఖాలు, ఆగ్రా జైలుఖానాయొక్క జంపఖానాలు, చీనీవస్తువులతో చేసిన డిన్నర్ సెట్లు, వెండిపాత్రలు మొదలగు వెలగల వస్తువులు గొప్పసంఖ్యకుగలవు. పూర్తి వివరములు ఆంగ్లేయములో ప్రకటింపబడినవి.

మొహమ్మదు అబ్దుల్ అజీజు ఖాన్ ఆక్షనర్

ఆబిదురోడు హైద్రాబాదు-దక్కన్.

స్పెయిను మంత్రివర్గపు రాజీనామా కొత్తమంత్రివర్గ మేర్పడుట

పారిస్ మేౘ౮.

స్పెయిను ప్రభుత్వ నూతన మంత్రి వర్గమును నిర్మించు ప్రయత్నము కబలీరో మానుకొన్నా డనెను.

అనార్కిస్టులయొక్కయు, సిండి కలిస్టుల యొక్క యుసంఘములు మంత్రివర్గములో తమ ప్రాతినిధ్యము తగ్గుటకు ఎంతమాత్రమును అంగీకరింపమని కబలీరోగారికి ఉత్తరములు వ్రాసి పంపిరి. అందుచే ప్రభుత్వాధ్యక్షుడగు అజానా గారు సోషలిస్టుపబ్లికన్ లెఫ్టిసుపక్ష నాయకులను మంత్రివర్గమేర్పరచుకొనుటకై కోరిరి.

వాలెన్సియా, మేౘ౧౫.

ఇంతకంతకుపెరుగుచున్న స్పెయినుయుద్ధమును ఎదుర్కొనుటకును, ఈమధ్య బార్సిలోనాలో అనార్కిస్టులవిజృంభణను ఎదుర్కొనుటకును ప్రభుత్వమును బలపరచుకొనుటకుగాను ఇప్పుడధికారమందున్న క్యాబెలోరా ప్రభుత్వము చాలించుకొన్నది.

పారిస్. మే ౧౭

కాబలీరో నిరాకరించిన వెనుక పూర్వము కాబినెట్‌లో ఆర్థికశాఖమంత్రిగానుండిన సెనార్ నెగ్రిన్ గారికి మంత్రివర్గనిర్మాణకార్యము ఒప్పగింపబడినది. ఇతను సోషలిస్టు పక్షము వాడు.

వాలెన్సియా మే ౧౮

సెనార్ నెగ్రిన్ గారు క్రొత్త ప్రభుత్వమును యేర్పరిచిరి

ఈనూతన మంత్రివర్గములో, సీనార్ కబెల్లెరోగారిదివరకు యేర్పరచినట్లు ౧౫ గురు గాకను గురే సభ్యులుందురు ఈమంత్రివర్గములో ముగ్గురు సోషలిస్టులు మాత్రమే గలరు.

వాలెన్సియా, మేౘ౧౮.

యుద్ధమునకుపూర్తిగా నిరంకుశ సేనాపతిని యేర్పాటు చేయుటయు, ప్రజల ఆర్థిక జీవనముపై ప్రభుత్వము అధికారము వహించి తనిఖీ చేయుటయు నూతన ప్రభుత్వము చేయవలసిన ముఖ్యకార్యములు అని నూతనమంత్రులుతమ కార్యక్రమప్రణాళికలో తెలియపరచిరి. ట్రేడ్ యూనియనులు దేశములో లేకుండుట గోచనీయమని కూడ ప్రకటించిరి.

బిల్బావో. మేౘ౧౮.

నూతనమంత్రివర్గము బాస్కులకు చాల నచ్చినది. కొత్తమంత్రులలో ముగ్గురు బాస్కులుకలరు. స్పెయినుయుద్ధములో బిల్బావో సంరక్షణ యెంతటిముఖ్యావసరమో యిప్పటికైన వాలెన్సియా గుర్తించినందుకు సంతసించుచున్నారు.

సంయుక్త రాష్ట్రములో పరిశ్రమల విద్యకై ప్రత్యేక పాఠశాలలు

అలహాబాదు మేౘ౮.

సంయుక్తరాష్ట్రములో వృత్తివిద్య గరపుటకు పరిశ్రమలశాఖవారు ఆలోచించుచున్నారు. వృత్తిపనులు నేర్పుటకుప్రత్యేక పాఠశాలలనేర్పఱచెదరనుమాట రూఢియైనది. ఈ పాఠశాలల ఆయావృత్తులచేజీవించు పనివాండ్రుగల చోట స్థాపింతురు.

స్ప్రూనిరుద్యోగసంఘము సిఫారసుచేసినరీతిగ పారిశ్రామికులబ్యాంకు ఒకటి ఏర్పరిచి చిన్నపరిశ్రమలు ఏర్పఱచువారికిప్రభుత్వ సహాయముచే యించుటకు కూడ ఆలోచించుచున్నారు.

ఇంగ్లండు సోషలిస్టు లీగు రద్దు

లండన్, మేౘ౮.

సోషలిస్టువారి సాంవత్సరిక సమావేశములో లీగును రద్దు చేయవలెనని తీర్మానించుకొనిరి. లీగుసభ్యులు మే నెల ౩౧ తేది నాడు, సభ్యత్వమును వదలుకొందురు.

లేబరుపార్టీవారు లీగును గుర్తింపక నిరాకరించుటచేత యిట్లు తీర్మానించిరి. ఆతీర్మానమును పునర్విమర్శించుకొనవలెనని లేబరుపార్టీని మరియొకసారి లీగ్ అడుగునట్లు.

ప్రజలహక్కులకు ప్రాముఖ్యత నిచ్చుటకై లీగువారు ప్రచారము చేయుచుండిరి. అదియే వారిఆశయము. లీగుకు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు నాయకులుగా నుండిరి.

వ్యవసాయపరిశోధకసంఘము

సిమ్లా, మే ౧౫:-

ఇంపీరియల్ కౌన్సిలు అఫ్ అగ్రికల్చరల్ రసర్చియొక్క సలహాసంఘసభ సిమ్లాలో సెప్టెంబర్ ౧౩ నుండి ౧౫ తారీకులలో జరుగును. నగరములో పాలుహెచ్చించుటకై ఆలోచనలు జరుగును. తోటలుపెంచి, పండ్లు హెచ్చించుటకుగూడ ఆలోచనలుజరుగును.

గోధుమల ఉపసంఘము ఈసంవత్సరము సెప్టెంబరు ౯,౧౦ తారీకులలో జరుగును. గోధుమవ్యాపారమునుగూర్చి ఈఉపసంఘము సమగ్రముగా నాలోచించును.

రాష్ట్రీయ కేంద్రప్రభుత్వముల మార్కెటింగు అఫీసర్లసభ సెప్టెంబరు ౬,౭ తారీకులలో జరుగునని తెలియుచున్నది.

బీహారులోవరదలవల్ల నష్టముకాకుండ చేయు ఏర్పాట్లు

పాట్నా, మే ౧౫:-

బీహారులో వరదలవలన నష్టముకలుగకుండ చేయువిషయమున విచారణచేయుటకు ప్రభుత్వమువారొక సంఘమును నియమించిరి. వీరు విచారణచేసి నివేదికనుపంపిరి. ఉత్తరమూంఘీరుజిల్లానుగూర్చి సంఘమువారుచేసిన సూచనలన్నిటిని ఆమోదించి పనులను ప్రారంభించిరి వరదలువచ్చెదులోగా యీపని పూర్తియగును.

చాంపరాను, ముజఫరపూరు, దర్భంగ జిల్లాలవిషయమున సంఘమువారు చేసినసూచనలనుగూర్చి ఆలోచించుచున్నారు.

శరనుజిల్లా ప్రధానస్థానమగు చాప్రాలో పనులకు నాలుగులక్షలరూపాయలు వ్యయమగును. దీనినిగూర్చి సంయుక్తరాష్ట్రప్రభుత్వము వారితో నాలోచింపవలెను. సంయుక్తరాష్ట్రములలోని గోరఖుపూరు జిల్లాకుకూడ వరదలతో సంబంధముండుటయే యిందులకు ముఖ్యకారణము.

బొంబాయిగవర్నరుకు నల్లజెండాల సన్మానము

బొంబాయి, మే ౧౫:-

బొంబాయిగవర్నరు నిన్న ఇచటికివచ్చినపుడు బెల్గాంతాలూకా కాంగ్రెసు సంస్థాపకుడగు భీమరావుమలగె, మండల కాంగ్రెసుసంఘ కార్యదర్శి అభ్యాపక్ గార్లు మున్నగువారలు నల్లజెండాలను పట్టుకొనిరాగా పోలీసువారు వారినందరిని అరెస్టుచేసి, గవర్నరు బెల్గామునుండి వెళ్లిపోయినమీదట వీరినందరిని వదలివేసిరి.

లండను బస్సులపనివారి సమ్మె

లండను మే ౧౪:-
బస్సుల పనివారలసంఘముల ప్రతినిధుల సభ నేటిదినమురాత్రి జరిగినది బ్రాంచీలుపంపిన అభిప్రాయములు చదువబడెను. బ్రాంచీల సభ్యులు సమ్మెజరుపవలయునని, ౧౭౪౫౯ మంది సమ్మెలువిరమింపవలయునని ౧౭౭౬ మంది సమ్మతులనొసగిరి. సమ్మెజరుగునని ప్రకటింపబడినది. ఇట్లు చక్రవర్తిగారి పట్టాభిషేకమునకు ముందురోజు ఎట్లో ఆగిన సమ్మె మరల ప్రారంభముకాగలదు.

కాశ్మీరసంస్థానములో యూరోపియనులకు సుంకాలులేవు భారతీయులకున్నవి

శ్రీనగరు, మే ౧౪:-
బొంబాయివాస్తవ్యులును, శాసనసభాసభ్యులునగు సర్ మహమ్మద్సులేమాన్ కాశ్మిం మెహతాగారు, కాశ్మీరసంస్థానమున పర్యటనముచేసి యీక్రింది ప్రకటనమును చేయుచున్నారు:-

కాశ్మీరమును చూడవచ్చు భారతీయులపట్లను, యూరోపియనులపట్లను కాశ్మీరసంస్థానము భేదములజూపుటమిగులశోచనీయముగనున్నది కాశ్మీరములోనుండి, తమసౌకర్యములకొరకైపోస్టులోన యూరోపియనులు బయటిదేశమునుండి ఏమితెప్పించుకొనినను వారికి సుంకములులేవు. కాని భారతీయులకున్నవి. ఈవిభేదమునగడచిన ముప్పదియేండ్లనుండి యున్నవి. దీనినిపెంటనే తొలగించుటకై కాశ్మీరమహారాజుగారి ప్రభుత్వము పూనుకొనవలెను.

భారతీయులు ఈభేదమునుఎట్లు ఓర్చినారో తెలియకున్నది. భారతప్రభుత్వముగూడ యీవిషయమునుగూర్చి శ్రద్ధవహించి భారతీయులకు సమానాదరణము చూపబడునట్లు జేయుదురని నమ్ముచున్నాను. ఈభేదము తొలగింపబడనిచో సత్యాగ్రహాందోళనము జరుపవలసి యుండును. కాశ్మీరమును బహిష్కరించిన పక్షమున అసంస్థానప్రభుత్వమునకేగాక ప్రజలకుగూడ నష్టము కలుగగలదు.

భాన్స్లా హిందూ సైనిక కళాశాల

నాసిక, మే ౧౮
బి.యస్. మూంజీగారు, భాన్స్లా మిలిటరి స్కూలుకార్యదర్శి, ఇండియాప్రభుత్వ రక్షణ శాఖకార్యదర్శికి ఒకవిన్నపము గావించుకొనిరి. దానిప్రకారము పైవిద్యాలయములో గుఱ్ఱపుసవారిని నేర్పుటకు యిదివరకు పటాలములో పనిచేసి పింఛనుపుచ్చుకొనిన భారతీయోద్యోగిని నియమించిరి.

ఇదికాక, విద్యాలయములో ౨౨ బోర్ రైఫిల్సుతో విద్యార్థులకు తుపాకులను ప్రయోగించుట నేర్పుటకుగూడ కమీషనర్-యిన్-సెఫు అంగీకరించెను.

ఈఅశ్వారోహణమును, తుపాకివిద్యగూడ విద్యాలయములో విజయదశమి ౧౪ అక్టోబరునుండి ప్రారంభించెదరు. ఈమిలిటరీస్కూలును జూను ౧౨వ తేదిని తెరిచెదరు.

ఒక్క స్థానమునకు అయిదుగురు పోటీ

లాహోరు. మే ౧౪:-
కె.యల్. గాబాగారు ఖాళీచేసిన ఢిల్లీ అసెంబ్లీస్థానమునకు క్రిందిఅభ్యర్థులు పోటీచేయుచున్నారు:—

మౌలానా జాఫరాలీఖాన్ గారు మహమద్ దీన్ అల్లానూర్ గారు, అబ్దుల్ అజీజ్ (కాంగ్రెసు), అబ్దుల్ ఖాదర్, షేక్ హిస్సాముద్దీన్ అహ్రారీగార్లు.

బ్రాబోర్ను గారి ఉపన్యాసము

—గాంధి గారి అభిప్రాయము

పైనాల్ (బుల్సారు) మే ౧౫.
బ్రాబోర్నుగారి ఉపన్యాసముగూర్చి గాంధిమహాత్ముడు అసోసియేటెడ్ప్రెస్ విలేఖరికి యిట్లు చెప్పెను.

"బెల్గాము ఉపన్యాసము బెట్లండు ప్రభువు ఉపన్యాసమునకు వ్యాఖ్యానముగాఉన్నది తప్ప అంతకంటె దానియందువిశిష్టతలేదు. ఏమయినను మునుపటికంటె పరిస్థితులు బాగుపడలేదు. ఇంకను చెడినవి"

సోన్యా మారుతి దేవాలయముల సత్యాగ్రహము

పూనా, మే ౧౫
నిర్ణాత్రిమసంఘము అధ్యక్షులగు విశ్వాసరావు దేవారేగారు నేటిరాత్రి దేవాలయములో పూజచేయుటకు వెళ్లుచున్నారనియు. దానికై చేయవలసిన రక్షణలను చేసుకొనవలెనని పోలీసుఅధికారులకు తెలియపరచిరి-

అర్ధరాత్రి-౧౨ గంటలకు దేవారేగారు పూజావాకరములతో దేవాలయము సమీపించుసరికి, వారినిపోలీసులుపట్టుకొని న్యాయాధికారివద్దకు తీసికొనివెళ్లిరి న్యాయాధికారిశాంతికి భంగము కలిగించకుండఉండుటకు వారివద్ద ఒక్కొక్కటి రు౧౦౦౦చొప్పున మూడు పత్రములు వ్రాయించుకొని దేవారేగారిని విడిచిపెట్టిరి.

వారిపైకేసును ౧౯వ తేదికి వాయిదా వేసిరి-దేవాలయమువద్ద గుంపులుగుంపులుగా జనులుకూడి అర్ధరాత్రియగుసరికే యిండ్లకు మరలిపోయిరి.

బెంగాలు సమ్మె పూర్తిగా ముగియుట

కలకత్తా మే ౧౫.
ప్రధానమంత్రికిని కార్మిక నాయకులకును సంప్రతింపులు జరిగినపిదప అన్ని మిల్లులలోని సమ్మె ఉపసంహరించి పనివారు పనులలో ప్రవేశించిరి-కాని టిటాగర్ కాగిత పుమిల్లులలోమాత్రము సమ్మె జరుగుచునే యుండెను-

బారకుపూరు ప్రాంతములలో యీమిల్లు ఒక్కటే సమ్మెఆపివేయ లేదు-అదికూడ నేటినుండి మరల పని ప్రారంభించినది.

మ. ఘ. వ. నైజాం స్టేటు రైల్వే

తగ్గింపు రిటర్న్ టికెట్లు

మహారాష్ట్ర కాన్ఫరెన్సు (పరుతూరు జూన్ 1937)

25 మేనుండి 3 జూన్ 1937, వరకు రెండురోజులు కలుపుకొని, ఈరైల్వేవారిచే 1,2,3 తరగతుల పైమహాసభాప్రయాణికులకు తగ్గింపు రిటరన్ టిక్కెట్లు యివ్వబడును. ఏస్టేషన్ నుండిఅయినను పరుతూరుకు మాత్రమే యీటిక్కెట్లుయివ్వబడును. టిక్కెట్లుకొనువారు తాముఆమహాసభకు డెలిగేట్లమని,మహాసభ కార్యదర్శిగారిచేసర్టిఫికెట్టు తేవలయును. సర్టిఫికెట్లులేనియెడల తగ్గింపుచార్జి యివ్వబడదు.

తగ్గింపుచార్జీలు.—

1,2 తరగతులకు ఎంతదూరమైనను రెండుప్రయాణములకు
ఒక ప్రయాణపుచార్జి
3 వ తరగతికి ఎంతదూరమైనను రెండు ప్రయాణములకు
ఒకటిన్నర ప్రయాణపుచార్జి

టిక్కెట్లు 10 జూన్ 1937 అర్ధరాత్రివరకు మాత్రమే అమలునదుండును.

The best medium for reaching 7 million Andhras, of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు

నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము


Vol. 12. | Mondy 24—5—1937 | No. 5

ముసోలినీదృష్టి అరేబియాపైబడుట

ముసోలినీ ఈసారి అరేబియాలోని యెమను మనుజయించుటకు ప్రయత్నించు చున్నాడని చాలమంది తలచుచున్నారు.

యేమన్ యెర్రసముద్రతీరమున నున్నది. ఇది తెలిసి బ్రిటను గట్టిగా ప్రయత్నములనన్నిటిని చేసికొనుచున్నది.

యేమెన్‌లోని లోహపుగనులపై చాలాకాలమునుండి ఇటలీదృష్టి తగుల్కొనియున్నది. ఇటలీవారి యెరిత్రియాకును, యెమెన్‌కును మధ్య యెర్రసముద్రమొక్కటే అడ్డము. యెర్రసముద్రమందలి కొన్నిద్వీపములలో అప్పుడేయి



టలీవారి ఎంజనీరులును, వావికులును దిగియున్నారు వారిదగ్గరగావచ్చుటకు ఎవరైనసాహసించినవారిపై తుపాకులు పేల్చుచున్నారు.

యెర్రసముద్రముపై యిటలీయులకు అధికారము చిక్కినట్లైనను అయినపుపట్టు చిక్కినట్లే. ఇటలీయనులకు యెర్రసముద్రముమీదను యేమెన్‌మీదను వ్యామోహమెక్కువయైనచో పెరిమ్, జిబ్రాల్టరుప్రాముఖ్యత బోగలదు.

ఇటీవలి కాలములో యిటలీవారు వావికులనుంచినారు, కాని అద్వీపము యెమెన్‌రాజ్యపు సంబంధించినదని తెలిసికొనినట్లులేదు.

కేవలము ముసోలినీ ౧౧ మైళ్ళవిస్తీర్ణముకల యెమెన్ సముద్రతీరమును ఆక్రమించుకొని క్రమక్రమముగా ౭౬,౦౦౦ చదరపుమైళ్ళుగల ప్రదేశములను స్వాధీనము చేసికొనుటకు తలంచినట్లు కనబడుచున్నది.

బ్రిటిషువారి పెరిం పట్టణమునకు పడమరగా ౧౦ మైళ్ళదూరమున ఇటలీయులు తమనౌకా స్థానమును యేర్పరచుకొనిరి.

అబిసీనియాలో యెమెన్‌లోను ఇటలీ ఒకటేవిధముగా ఐరోపావారలకు కావలసిన...

అత్తమీదికోపం దుత్తమీద

లాహోరు; మే ౧౪:-

క్రిందటి అసెంబ్లీఎన్నికలలో ఖివాల్ ముస్లింకౌన్‌స్టిట్యూయెన్సీకి నిలచిన ఒకఅభ్యర్థికి అతనిముగ్గురు బావమరదులు (భార్య అన్నదమ్ములు) ఓటుచేయలేదు. అందుకు అభ్యర్థి సన్నిహితబంధువు ఒకడుపట్టుబట్టి అభ్యర్థిచేత, అతని భార్యకు విడాకులిప్పించెను.

మంగళ్ళఘోష

మదరాసునగరములోని మంగలిషాపుల యజమానులు మే ౧౦వ తేది ఎగ్మూరులో ఒకసభచేసిరి. ౫ రూపాయలిచ్చి లైసెన్సుపొంది షాపును నడుపవలయునను కార్పొరేషనువారి తీర్మానముగురించి చర్చించిరి.

మంగలిషాపు యజమానులు అందరుకలిసి ఒకరిజిష్టర్డు ట్రేడుయూనియనును ఏర్పరచి కార్పొరేషనువారుచేసిన తీర్మానము యెడతమయసమ్మతిని తెలియపరచుటకును కార్పొరేషను ఆరోగ్యశాఖవారు వేరేలైసెన్సుఫీజు అక్కరలేకుండ జబ్బుతోఉన్న మంగలివారు క్షౌరకర్మచేయుటకు అనుమతినీయకుండ చూచుటకును ఒక తీర్మానమునుచేసిరి.

యమ్. యస్. యమ్: రైల్వే యూనియనుసభ

మద్రాసు; మే ౧౫:-

యం.యస్.యం. యూనియన్ పనివారియొక్క పదియవ సాంవత్సరిక సమావేశము నిన్న సాయంకాలము పెరంబూరు యూనిటీ హాలునందు జరిగెను.

యు. కుప్పస్వామినాయకరు స్వాగతోపన్యాసమునిచ్చుచు యూనియను ౧౯౨౮ సంవత్సరమున స్థాపించినప్పటినుండియు కార్మికాభివృద్ధికి చాలసేవ చేయుచున్నదనియు, కానిరామరావు, యూనియనుపెద్దల సభ్యులందరును నిరాదరణ చూపుచున్నారనిరి.

కార్మికపతాకము నెగురవేయుచు గిరిగారు తాను ౧౮ సంవత్సరములనుంచి రైల్వేపనివారల కష్టములబాపుటకు పనిచేయుచున్నామనిరి.

కె. సంతానంగారు మాట్లాడుచు, యం. యస్ యం. రైల్వేకంపెనీయందే ౫౦,౦౦౦ల కార్మికులున్నారనియు వీరందరికైన సాధింపబడలికార్యము కావలదనిచెప్పిరి. కానిపైవారిలో ౧౦ వంతులుమాత్రమే యూనియనుసభ్యులగుట చాలవిచారకరమనిరి.

యెమెన్ ప్రవేశించుటకు ఇంతకుముందుగూడ కొంతప్రయత్నము ఇటలీవారుచేసిరి. ఏదో యొకనెపముతో తమసేవలను, మందుగుండు సామానులను యెమెన్‌దేశములోనికి పంపించిరి. కాని అరబ్బులు అనుమానించి అయేర్పాటులను అంగీకరింపలేదు. కావున ఇటలీయులాయత్నమును విడిచిపెట్టిరి.

ఇపుడు ముసోలినీ మరింతగట్టియత్నములను చేయుచున్నాడు. బ్రిటనుకూడ ఒకవంక కనిపెట్టియున్నది.

కాంగ్రెసుకోరిన హామీలు ఇవ్వబడినట్లే!

సప్రూగారి అభిప్రాయము

లండన్; మే ౧౩:-

లండన్‌లో సర్ తేజబహద్దర్ సప్రూగారితో "హిందూ" పత్రికాప్రతినిధి సంభాషింపగా ఈక్రింది అభిప్రాయములను తెలిపిరి. కానినేనిపుడు ఎవరితరఫున ప్రాతినిధ్యము వహించుటకు అధికారము కలిగియుండలేదు. ఇప్పటికినేను లోథియన్ ప్రభువు మొదలగువారితో చర్చచేసియున్నాను జెట్లండుప్రభువునుకూడచూచెదను. కాని ప్రతిష్ఠంభన నివారణకు స్పష్టమైన సూచనలుమాత్రము మేమియును నావద్దలేవు.

"ప్రొఫెసర్ బెరీడేలుకీతుగారేమి చెప్పినప్పటికిని కోరబడినహామీలను గవర్నర్లుయివ్వుటకు వీలులేదనియే నాకుగల న్యాయశాస్త్రానుభవముతో ఇప్పటికిని నేను నమ్ముచున్నాను. కాంగ్రెసు వాగ్దానములనుకోరుచు తీర్మానముగావించినప్పుడు, శాసనముక్రింద బలవత్తమసంఘపుహక్కులేవో. ఎటువంటివో అర్థముచేసికొనియుండిన వాగ్దానములు ఇవ్వబడినట్లుగనే గ్రహించియుండును. మంత్రులదైనందిన కార్యక్రమములో గవర్నరులు అక్రమముగా జోక్యము కలిగించుకొనిన ఆదేశమునకు ఖల్లడించు కాంగ్రెసునకు మరింతబలము చేకూరియుండునని సర్ సప్రూగారు చెప్పిరి.

"నిజముగ ఆర్. ఏ. బట్లరు, జెట్లండుప్రభువుగార్ల ఇటీవలప్రకటనలు కాంగ్రెసుకోరినవాగ్దానములంటివే యగుచున్నవి. హామీలుహాంసుట అవసరమేయనుకొనుచో, అవిపైవిధముగా సిద్ధించుచున్నపుడు పరిష్కారము చేసుకొనుట సుకరమేగదా?"

భారతసువర్ణవాహిని

బొంబాయి; మే ౧౫:-

మే ౧౫వ తేదితో అఖరగువారమునందు బొంబాయినుండి రూ ౪౧,౬౪,౭౮౦లు విలువగల బంగారుకడ్డీలు విదేశములకు ఎగుమతిచేయబడినది.

ఇంగ్లాండుదేశము బంగారుపరిమాణమును వదలిపెట్టిననాటినుండి నేటివరకు భారతదేశమునుండి ఎగుమతిచేయబడిన బంగారుయొక్క మొత్తపువిలువ రెండువందల తొంబదియైదుకోట్లు, యెబదియైదులక్షల, యేబదిరెండువేల మూడువందల పదునైదు రూపాయలగుచున్నది.

ఆంధ్రక్షత్రియ వార్షికమహాసభ

భీమవరం; మే ౧౪:-

మద్రాసు లేజిస్లేటివ్ అసెంబ్లీసభ్యుల పూసపాటి లక్ష్మీనరసింహరాజుగారి అధ్యక్షతను పశ్చిమగోదావరిజిల్లా భీమవరం గ్రామంలో ౨౩-౫-౩౭ తేదీ ఆదివారం ఉ. ౭ గం. మొదలు సభజరుగును. సభాదినమందైనను సభ్యత్వచందా కనీసము పావలాచెల్లించి తీర్మానములందు పాల్గొనవచ్చును.

అబిసీనియా యుద్ధంలో ఇటలీకివ్యయం

రోము, మే ౧౪

అబిసీనియా యుద్ధమువలన ఇటలీకి ౧౧౩౫౦౦ లక్షల లైరులు ఖర్చయినట్లు నేడు వెలువడిన బడ్జటులో తెలుపబడెను.

హిందూస్థాను సేవాదళ భవనములు తత్సంబంధీకులకు వాపసుచేయుట

హుబ్లి; మే ౧౫

హిందూస్థాన్ సేవాదళభవనములు, భాగల్కోటలో నున్నవి, విలయనంతత్వరలో వశపరచుకొనవలెనని డా॥ ఎస్. ఎస్. హార్డికరుగారికి పోలీసుఅధికారులు వ్రాసిరి హార్డికరుగారు చితల్దుర్గమునందు సంచారము చేయుచున్నారు. సంచారము ముగియగనే స్వాధీనపరచుకొందురు ఈభవనములు ౧౯౩౨ సంవత్సరమునుండి పోలీసువారి స్వాధీనమునందున్నవి.

అంతర్జాతీయ పంచదార మహాసభ

సిమ్లా మే ౧౪

అంతర్జాతీయ పంచదారమహాసభ యిటీవల లండనునగరములో సమావేశమైయుండి పరిసమాప్తమునకు వచ్చినది. డా॥ డి.బి.మీక్ గారు ఆసభకు ఇండియా ప్రతినిధిగ పోయిరి. డా॥ మీక్ గారు లండనునగరమునందు ఇండియన్ ట్రేడ్ కమిషనరుగనున్నారు. వీరుత్వరలోనే ఒకరిపోర్టు భారతప్రభుత్వమునకు అందజేయనున్నారు.

కాంగ్రెసుతో రాజీఎంతమాత్రము పనికిరాదు

కలకత్తా; మే ౧౬:-

"మంత్రులు జాతివిచక్షణను, మతవిచక్షణను విసర్జించి, శాసనమననుసరించి రాష్ట్రాభివృద్ధికి తోడుపడునంతకాలము మేము మంత్రులకు అన్నివిధముల తోడ్పడుటకు సంసిద్ధులమైయున్నాము. నూతనరాజ్యాంగవిధానమును భగ్నముచేయదలచినవారిని, బ్రిటిషుసామ్రాజ్యమునకు వెలుపల సంపూర్ణస్వాతంత్ర్యమును గోరువారిని సర్వవిధముల ప్రతిఘటించుటకు మేము సంసిద్ధులమైయున్నాము" అని బెంగాలులో ఆంగ్లేయులు చాలమంది సంతకముచేసి స్టేట్సుమన్ పత్రికకు లేఖవ్రాసినారు.

కాంగ్రెసువారి ఉద్దేశ్యములు స్పష్టముగా తెలుపబడియే యున్నవిగనుక, అక్టుక్రింద గవర్నరుల కొసంగబడిన అధికారములను తగ్గించుటకు యిష్టమువచ్చినట్లు నటించుటగూడ పనికిరాదని వారభిప్రాయపడుచున్నారు

తుంగభద్రసమస్య

ఉదకమండలము; మే ౧౭:-

తుంగభద్రనది నీటిపంపకమునకు చెందినసమస్య సందర్భమున మదరాసుప్రభుత్వము హైదరాబాదువారు సర్ మిర్జాఇస్మాయిల్ గారితో సంప్రదించినటుల తెలియుచున్నది.

(ఆంధ్ర)

Printed and Published by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress, Hyderabad. Editor K.Balakrishna Reddy